# రావు గారి కుటుంబం



యస్. శ్రీధర్

# ఆఖరి పిలుపు

జీజాబాయ్ మెతక మనస్తత్వం గల అమ్మాయి, ఎవరితోను ఎక్కువగా మాట్లాడేది కాదు. ఎవరైన తనను పల్లెత్తు మాట చెబితే ఊర్కునేది కాదు. శివాజిరావు-జీజాబాయ్ దంపతులకు మొదటి సంతానం 1981లో కలిగింది ఆ అబ్బాయికి ఇంద్ర అని నామకరణం చేశారు. రెండవ సంతానం 1982లో కలిగింది ఆ అబ్బాయికి మహేంద్ర అని నామకరణం చేశారు. మహేంద్ర పుట్టిన తరువాత ఇంద్ర రెండు సంవత్సరాలు తన జేజమ్మ దగ్గర పెరిగాడు. కొన్ని సంవత్సరాలు జరిగిన తరువాత ఇంద్ర, మహేంద్రను పూణేలో శివాజిరావు ఫ్యాక్టరీ దగ్గర ఒక స్కూల్లో చేర్చారు. స్కూల్ ఇంటికి దగ్గరగా ఉంది కాబట్టి ఇద్దరు పిల్లలు కలిసి స్కూల్కి వెళ్ళేవాళ్ళు.

ఒక రోజు జరిగిన సంఘటన విన్న తరువాత జీజాబాయ్ గారి అమాయకత్వమా లేక త్యాగమూర్తినా నాకు అర్థంకాలేదు. ఎందుకంటే ఒక రోజు మధ్యహ్నం సమయంలో షోలాపూర్ నుండి తన మూడవ మరిది ఇంటికొచ్చాడు. నాన్న గారు మీకు పెళ్ళికి ఇచ్చిన బంగారు హారం తీసుకొని రమ్మని నన్ను పంపించారు అని చెప్పంగనే, దేనికి-ఎందుకు అని అడగకుండా. ఆ హారము ఉన్న గదిలోకి వెళ్ళిన తరువాత జీజాబాయ్ గారు తన మనస్సులో ఏమనుకున్నారో కానీ కాసేపట్లోనే తన మరిది చేతికి ఇచ్చేశారు. ఇప్పటి కాలం అమ్మాయిలు, కోడల్లు హేర్ బ్యాండ్ తీసుకుంటే ఇళ్ళు పీకి పందిరేస్తారు. అలాంటిది చాలా విలువైన మరియు చాలా ఖరీదైన బంగారపు హారాన్ని ఒక బట్టలో చుట్టి ఇచ్చేసింది. అంతలో

# కసాయి గుణం

అంతలో శివాజిరావ్ గారికి కేరళాకు ట్రాన్స్ఫర్ రావడంతో అందరూ కేరళాకు వెళ్ళిపోయారు. ఇదే సరైన సమయమని అక్కడ ఇంట్లో ఉన్న పాత సామాన్లు అమ్మేసి. ఆ ఇంటిని ఇంద్ర మరియు లక్ష్మీబాయ్ కిరాయికి ఇచ్చుకున్నారు. మరి ఈ పన్నాగం వీళ్ళదా లేక ధంపత్రావ్దో తెలియదు. ఈ విషయం నాన్నగారికి కొన్ని నెలల తరువాత చెప్పారు. మెల్లమెల్లగా ఒక్కొక్క ఇంటిని వారి ఆధీనంలో తీసుకొని వాటి ద్వార సొమ్ముచేసుకుంటూ వచ్చారు. ఇంద్ర మరియు అతని భార్య ఏమి చేసుకున్నా. ఆ ఆస్తుల మీద హక్కు కేవలం ఇంద్ర తల్లికి మాత్రమే ఉంది. తల్లి నాకు తప్ప మహేంద్రకు ఇవ్వదులే అనే ధీమతో ఇంద్ర ఉన్నాడు.

మహేంద్ర తన పెద్దమామ దగ్గర యదావిధిగా దుకాణానికి వెళ్ళాడు అక్కడ ఒక మూలన కొన్ని పాతబడ్డ పుస్తకాల మధ్యలో ఉన్న రిజిస్ట్రేషన్ కాగితాలు ఉండడం చూసి అవి తన పెద్దమామకు తెలియకుండా చదివి ఆ తరువాత ఇంటికి తీసుకెల్లిపోయాడు. ఆ పత్రాలు ఇంద్ర మామ ఉన్న ఊర్లోని ఒక చిన్న ప్రదేశంలోని స్థలము. అది తీర ఆరతీసి చూస్తే ఆ స్థలం ఎవరెవరో మరెవరికో అమ్మినట్టు ఉంది. అంటే ఆ స్థలం వివాదాల్లో ఉంది. ఇక ధంపత్రావ్ ఊర్లో ఉండే స్థలం కాబట్టి ఆ పత్రాలు మరియు ఆ స్థలం నువ్వు తీసుకొమ్మని శివాజీ రావు గారు తన పెద్దకొడుకైన ఇంద్రకు ఇచ్చేశారు. ఎందుకంటే వివాదంలో ఉండే స్థలం ధంపత్రావ్ తన పలుకుబడి మరియు తెలివితేటలతో దక్కించుకుంటాడని ఆ పనిచేశారు శివాజిరావ్.

# చెడపకురా చెడేవు

ఇక నాన్న గారి దగ్గర నుండి డబ్బులు తీసుకున్న ఆనందంలో ఇంద్ర. మామయ్య దగ్గర ఎంతో కొంత డబ్బులు రాబట్టానని లక్ష్మీబాయ్ తన నాన్నగారికి ఫోన్ చేసి ఈ విషయం చెప్పబోతుంటే. ధంపత్ రావ్ బాధతో మెల్లగా మాట్లాడుతున్నారు. నాన్న ఏం జరిగింది చెప్పండి ఎందుకలా ఉన్నారు చెప్పండి అని కూతురు అడిగే సరికి. మీ అమ్మ కిందపడినప్పుడు చేయి విరిగింది అని చెప్పాడు. ఇక లక్ష్మీబాయ్ తన భర్తా-పిల్లలతో ముంబాయ్ కి బయలు దేరారు.

లక్ష్మీబాయ్ కి తన వదిన అంటే అపారమైన ప్రేమ ఉండేది కాని అసలు విషయం తెలిసిన తరువాత ఆమెకు తన తండ్రిని తలచుకొని ఒక సామెత గుర్తొచ్చింది. అదేమిటంటే "చెడపకురా చెడేవు". అది ఎలా అంటే శివాజి రావ్ కొడుక్కి ఎలా డబ్బు మీద ఆశ చూయించాడో. అదే విధంగా ధంపత్ రావు కొడుకు-కోడలు ఆస్తిలో సగం వాట అడిగారంటా. ఆ విషయంలో వాగ్వివాదాలు పెరిగి లక్ష్మీబాయ్ వదిన తన అత్తను బలంగా నెట్టేసి చేయి విరగ్గొట్టింది. లక్ష్మీబాయ్ అమ్మగారు అధిక బరువు ఉండటం వళ్ళ ఆవిడ కింద పడ్డ తరువాత ఆవిడ చేతి ఎముక విరిగింది.

ఇంద్రా మరియు లక్ష్మీబాయ్ చేతిలో డబ్బురాంగానే సాంగ్లీ నుంచి ముంబాయ్ కి ఎప్పుడు ఎలా వెళ్ళిపోవాలో ప్రణాళిక వేశేవారు. విశాల్ కు తాత గారైన శివాజి గారు ప్రతిరోజు మధ్యాహ్నం కోడలు ఇచ్చిన లంచ్ బాక్స్ ని తీసుకెళ్ళి తినిపించేవారు అతను తినకపోతే ఏదో విధంగా కబుర్లు

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Rao+Gari+Kutumbam**

* * *